క్లుప్తంగా

మగ్దూమ్ స్ఫూర్తితో ఉద్యమించాలి



మగ్దూమ్ మొయినుద్దీన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సత్యం తదితరులు

నల్లగొండ టౌన్ : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, ప్రముఖ కవి, రచయిత మగ్దూమ్ మొయినుద్దీన్ స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శనివారం మగ్దూమ్ 115వ జయంతి సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.శ్రవన్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, గాదెపాక రమేష్‌రెడ్డి, ముత్యాలు, పాండరి, కృష్ణయ్య, అంకులయ్య తదితరులు పాల్గొన్నారు.

భాషాపండితులను అప్‌గ్రేడ్ చేయాలని వినతి



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న భాషాపండితులు

నల్లగొండ : భాషాపండిత ఉపాధ్యాయుల పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ శనివారం భాషాపండిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలుగు మహాసభల సందర్భంగా పండితులను అప్‌గ్రేడ్ చేసి జీఓ విడుదల చేశారని, దానిని అమలు చేస్తూ న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సత్యనారాయణ, యూసూఫోద్దీన్, అలీ, రాములు, వెంకటేశ్వర్లు, మీనయ్య, చంద్రశేఖర్, రామోహన్, శ్రీరంజన్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నకిరేకల్ : పట్టణంలో బాలికల జెడ్పీ పాఠశాలలో పదోతరగతి విద్యార్థినులకు లయన్స్ సెంటీనియల్ క్లబ్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన భారతి శ్రీప్రసాద్‌శెట్టి కరవార్ ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ క్లబ్ అధ్యక్షుడు మారిడి చంద్రశేఖర్‌శెట్టి, పాఠశాల హెచ్‌ఎం ఉషారాణి, ప్రతినిధులు కందాల వెంకట్‌రెడ్డి, ఎన్న శ్రీనివాస్, కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, యానాల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేమండ్ షోరూమ్ ప్రారంభం



షోరూమ్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ సైదిరెడ్డి

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని ప్రకాశం బజార్‌లో డీఎల్ఆర్ మల్టీబ్రాండెడ్ రేమండ్, అరవింద్ కాటన్ షోరూమ్‌ను మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో షోరూమ్ యజమాని రామస్వామి, బాబా పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిట్యాల : పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమతోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్, ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్, డైరెక్టర్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, షమీమ్, ఆనంద్, యాదయ్య, జ్యోతి, జుబేద, స్వాతి, సుధారాణి, ధనలక్ష్మి, రమాదేవి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మండల పూజ



రుద్రాభిషేకంలో పాల్గొన్న ఈటల రాజేందర్

చిట్యాల : పట్టణంలో శివ మాలధారుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి మండల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రుద్రాభిషేకంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కంబాలపల్లి సతీష్‌కుమార్‌యాదవ్, మాలధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పూడికతీత పనులు

- డ్రెయినేజీ మ్యాన్ హోల్స్, పైపులు శుభ్రం చేస్తున్న సిబ్బంది
- 7350 మ్యాన్‌హోల్స్‌లో పూర్తయిన క్లీనింగ్
- పలుచోట్ల కొనసాగుతున్న పైప్‌లైన్ పనులు
- మార్చిలోగా అన్నీ పూర్తి చేసేలా ప్రణాళిక

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ(యూజీడీ) పనులను మార్చిలోగా పూర్తి చేసేందుకు అధికారులు టార్గెట్ పెట్టుకున్నారు. అందులో భాగంగా చేపట్టిన యూజీడీ క్లీనింగ్ పనులు తుదిదశకు చేరుకున్నాయి. అసంపూర్తిగా ఉన్న యూజీడీ నిర్మాణ పనుల పూర్తి కోసం రెండేళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం రూ.18 కోట్లు విడుదల చేసింది. దీంతో మార్చి నెలాఖరులోగా పనులు పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు టార్గెట్ పెట్టుకున్నారు.

203 కిలోమీటర్ల యూజీడీ

మున్సిపాలిటీ పరిధిలో 203 కిలో మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఉంది. ప్రతి మ్యాన్ హోల్ నుంచి మరో మ్యాన్ హోల్ వరకు పూడికతీసి పైప్‌లైన్ క్లీన్ చేస్తున్నారు. ఇలా ఇప్పటి వరకు 191 కిలోమీటర్ల పరిధిలో 7,350 మ్యాన్ హోల్స్ క్లీనింగ్ పూర్తయింది. మరో 450 మ్యాన్ హోల్స్ పరిధిలో క్లీనింగ్ పూర్తి చేయాల్సి ఉంది. ప్రస్తుతం పాతబస్తీ ప్రాంతంలో మ్యాన్ హోల్స్ క్లీనింగ్ పనులు నడుస్తున్నాయి. కాగా పట్టణంలో మిర్యాలగూడ రోడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి పెద్దబండ వరకు, పద్మానగర్, హనుమాన్‌నగర్, ముషంపల్లి రోడ్ ప్రాంతాల్లో మ్యాన్ హోల్స్ క్లీనింగ్ పనులు చేయాల్సి ఉంది. యూజీడీ పైప్‌లైన్ క్లీనింగ్ పనులు మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రజారోగ్య శాఖ అధికారులు పని చేస్తున్నారు. మరి అప్పటి వరకు అయినా పనులు పూర్తవుతాయో మరో ఆరు నెలలు పొడిగిస్తారో వేచి చూడాలి.



మ్యాన్ హోల్ కోసం తవ్విన గుంత

మ్యాన్ హోల్స్‌పై సీసీ రోడ్లు..

2008లో ప్రారంభమైన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు వివిధ కారణాల వల్ల 15 ఏళ్లుగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని దాదాపు అన్ని కాలనీల్లో మురుగు నీరు బయటికి పొంగి రోడ్డంతా పారడంతో ఆయా కాలనీల్లోని ప్రజలు యూజీడీ పైప్‌లైన్ మ్యాన్ హోల్స్‌లో చెత్త, చెదారం, రాళ్లు, కొబ్బరి మట్టలు వేసి మురుగు నీరు బయటికి రాకుండా చేశారు. ఇలా సంవత్సరాల తరబడి సాగడంతో యూజీడీ పైప్‌లైన్ అంతా పూడిపోయింది. అదే విధంగా పట్టణంలోని పలు కాలనీల్లో 550కి పైగా మ్యాన్‌హోల్స్‌పై సీసీ రోడ్లు వేయడంతో అవి పూర్తిగా కనిపించకుండా పోయాయి. దాంతో ప్రజారోగ్య శాఖ అధికారులు మ్యాప్‌ల సహాయంతో మ్యాన్‌హోల్స్‌పై సీసీ రోడ్డును తొలగించి వాటి ఎత్తును పెంచారు. మ్యాన్ హోల్ నుంచి మ్యాన్ హోల్ వరకు క్లీన్ చేసుకుంటూ మురుగు నీరు సాఫీగా వెళ్లే విధంగా చేస్తున్నారు. ఈ ప్రక్రియ మార్చిలోగా పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నా అప్పటిలోగా పనులు పూర్తయ్యేది అనుమానంగానే ఉంది.



మ్యాన్ హోల్ దగ్గర ట్రాక్టర్ పైప్‌ల సహాయంతో క్లీన్ చేస్తున్న సిబ్బంది

మార్చిలోగా పూర్తి చేస్తాం

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు మార్చి నెలాఖరులోగా పూర్తి చేస్తాం. మ్యాన్ హోల్ టు మ్యాన్ హోల్ పైప్‌లైన్ క్లీన్ చేయడానికి చాలా సమయం పడుతోంది. మార్చిలోగా పూర్తి చేయడానికి పనులు వేగంగా చేయిస్తున్నాం.

– సత్యనారాయణ, ప్రజారోగ్యశాఖ ఈఈ

కొనసాగుతున్న పైప్‌లైన్ పనులు..

ఆర్జాలబావి వల్లభరావు చెరువు దగ్గరి నుంచి లెప్రసీ కాలనీ వరకు మరో యూజీడీ పైప్‌లైన్ వేయడానికి పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులతో పాటు వైకుంఠనగర్ రైల్వే క్రాసింగ్, ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర యూజీడీ లింక్ పనులు పూర్తి కావాల్సి ఉంది. ఈ పనులు రెండు నెలల్లో పూర్తయ్యే అవకాశాలు లేవనే చెప్పాలి. మ్యాన్ హోల్స్ క్లీనింగ్, రైల్వే లైన్ క్రాసింగ్ వద్ద, ఎస్టీపీ వరకు యూజీడీ పైప్‌లైన్ పనులు పూర్తి కావాలంటే జూన్ వరకు సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

నల్లగొండ టూటౌన్ : పట్టణం, పట్టణ పరిధిలోని పానగల్‌లో గల ఆలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పానగల్‌లోని పచ్చల సోమేశ్వర ఆలయం, ఛాయా సోమేశ్వర ఆలయాల వద్ద భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదే విధంగా పట్టణంలోని పలు ప్రముఖ ఆలయాల్లో శివరాత్రి వేడుకలకు లైటింగ్, భారీ కేడ్లు, తాగునీటి వసతి, పారిశుద్ధ్యం తదితర వాటిని యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు వెంకన్న, అశోక్, నరసింహారెడ్డి, ఏఈలు దిలీప్, భార్గవ్, రవీందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ రమణాచారి

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన చెవుగోని సాయిలు తదితరులు

కట్టంగూర్ : మండలంలోని పిట్టంపల్లి, ముత్యాలమ్మగూడెం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలువురు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషిచేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ చెవుగోని సాయిలు, మాజీ సర్పంచ్‌లు చెవుగోని ప్రమీల, అమరోజు నర్సింహ, ఎండీ అన్వర్‌పాష, సంజీవరెడ్డి, కళ్లెం సైదులు, చౌడోజు బాలకృష్ణ ఉన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సింహాయాదవ్, గౌర నర్సింహ, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ముక్కాముల శేఖర్, మేడి విజయ్, నర్సింగ్ సంతోష్, పల్నాటి వెంకట్‌రెడ్డి, చీర అరుణ్, రాజు, నాగేష్ తదితరులు ఉన్నారు.

నాగం వర్షిత్‌రెడ్డి జన్మదినం

నల్లగొండ టూటౌన్ : బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగం వర్షిత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో బీజేపీ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, అభిమానుల నడుమ ఓ ఫంక్షన్ హాల్‌లో వర్షిత్‌రెడ్డిని గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో పకీరు మోహన్‌రెడ్డి, సిద్దు, వీరప్రసాద్, అనిల్, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న నాగం వర్షిత్‌రెడ్డి

క్యాన్సర్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



నల్లగొండ టౌన్: వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

శాలిగౌరారం : క్యాన్సర్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏపీఎంఓ అమర్, క్షయవ్యాధి నివారణ మండల సూపర్‌వైజర్ రామకృష్ణ అన్నారు. క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గౌర వీరయ్య, కేజీబీవీ ప్రత్యేక అధికారి ఉమాదేవి, లయన్స్‌క్లబ్ శాలిగౌరారం అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దునుక వెంకన్న, శ్రీనివాస్, ప్రణయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ, లయన్స్‌క్లబ్ నల్లగొండ ఐకాన్, ఐఎంఏ ఆధ్వర్యంలో మలక్‌పేట యశోద ఆస్పత్రి సౌజన్యంతో పట్టణంలోని ఎల్.రాజిరెడ్డి ఆస్పత్రిలో ప్రముఖ ఆంకాలజిస్టు ఎల్.రోహిత్‌రెడ్డి పర్యవేక్షణలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. స్త్రీలకు వచ్చే గర్భకోశ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు పాప్‌స్మియర్, పురుషులలో ప్రోటెస్ట్ క్యాన్సర్ నిర్ధారణకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శివాని, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ గౌరీశ్రీ, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చిలుకూరి రామకృష్ణ, కార్యదర్శి ఎస్‌కె అన్సారీ, పున్న చండీకేశ్వర్, గోపనగోని యాదగిరి, అశోక్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన క్రీడాకారిణులు

నల్లగొండ: హైదరాబాద్‌లోని గోషామహల్ పోలీస్ స్టేడియంలో జరిగిన తెలంగాణ ట్రాన్స్‌కో, డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ అథ్లెటిక్స్‌లోని పలు విభాగాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్ల క్రీడాకారిణులు ప్రతిభ కనబర్చి సత్తాచాటారని ఉమ్మడి జిల్లా స్పోర్ట్స్ జనరల్ సెక్రటరీ తిరుగుడు శ్రీనివాసులు తెలిపారు. 100 మీటర్ల పరుగు పందెం విభాగంలో సువర్ణ మొదటి స్థానం, రెండవ స్థానంలో సంధ్య, షాట్‌పుట్‌లో రెండోస్థానం సువర్ణ గెలుపొందారని పేర్కొన్నారు. జావలిన్ త్రోలో సువర్ణ మూడో స్థానం, లాంగ్ జంప్‌లో సంధ్య రెండో స్థానంలో నిలిచారు. అలాగే తగాఫ్ వార్‌లో ఉమ్మడి జిల్లా మహిళ జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ఓవరాల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకుందన్నారు.



క్రీడాకారిణులను అభినందిస్తున్న శ్రీనివాస్

కెప్టెన్‌గా సువర్ణ, సభ్యులుగా సంధ్య, స్వరూపరాణి, విజయ, ఉమాదేవి, సంధ్యారాణిలు ఫైనల్‌లో విద్యుత్ సౌధా టీంతో పోటీపడి గెలుపొందారు. అనంతరం వీరికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. గెలుపొందిన క్రీకారిణులకు శనివారం పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

సంక్షిప్త సమాచారం

మార్చి 5నుంచి క్రికెట్ పోటీలు

రామగిరి (నల్లగొండ) : పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో జిల్లా ఫ్రీడమ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్చి 5 నుంచి టీ -20 2023 సీజన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి రహీం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 23సంవత్సరాల లోపు వయస్సు గల క్రీడాకారులు నేటి నుంచి 20వ తేదీ వరకు జట్టు వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

12శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

కేతేపల్లి : సీఎం కేసీఆర్ విద్యా, ఉపాధి రంగాలలో ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని టీపీసీసీ ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యాసుఫ్‌జానీ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

లియో క్లబ్ ప్రారంభం

నల్లగొండ టౌన్ : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి జూనియర్ కళాశాల, నాగార్జున డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన లియో క్లబ్‌ను శనివారం లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు ప్రతీక్‌రెడ్డి కళాశాలలో ప్రారంభించారు. కార్యక్రమంలో గోవిందరాజు, యారాల ప్రభాకర్‌రెడ్డి, కోడె సతీష్‌కుమార్, సంజీవరెడ్డి, అశోక్‌రెడ్డి, సురేందర్, స్వామి పాల్గొన్నారు.

తండ్రిపై దాడి చేసిన వ్యక్తికి రిమాండ్

రామగిరి(నల్లగొండ) : తండ్రిపై దాడి చేసిన కుమారుడికి 14 రోజుల రిమాండ్ విధించిన ఘటన శనివారం తిప్పర్తి మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై వాస ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మర్రిగూడకు చెందిన తండు నర్సింహకు తండ్రి మార్కేండేయకు మధ్య కొంత కాలంగా వివాదాలు ఉన్నాయి. ఇదే విషయాన్ని మనసులో పెట్టుకున్న నర్సింహ జనవరి 10న తండ్రి మార్కేండేయపై పారతో దాడి చేశాడు. మార్కేండేయ భార్య భాగ్యమ్మ జనవరి 11న పోలీసులకు ఫిర్యాదు చేసింది. మార్కేండేయ తలకు బలపై గాయం కావడంతో నల్లగొండలో ఆస్పత్రిలో చికిత్స అందించారు. వైద్యులు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా నర్సింహను ఫిబ్రవరి 4 శనివారం నల్లగొండ స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి కీర్తి చంద్రికారెడ్డి 14రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది.

అవకతవకలను గుర్తించాలని వినతి

నల్లగొండ : అంగన్‌వాడీ టీచర్ పోస్టు నియామకంలో తనకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఎంపికైన వారిలిస్టులో తమ పేరు రాలేదని, నోటిఫికేషన్‌లో జరిగిన అవకతవకలను గుర్తించాలని కోరుతూ శనివారం పట్టణానికి చెందిన గుండెల శివరాణి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

వ్యక్తిపై మెంటల్ హెల్త్ యాక్ట్ కేసు

రామగిరి(నల్లగొండ) : మానసిక స్థితి సరిగా లేని వ్యక్తిపై తిప్పర్తి పోలీసులు శనివారం మెంటల్ హెల్త్ యాక్ట్ కేసు నమోదు చేశారు. ఎస్సై వాస ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వెంకటాద్రిపాలెంకు చెందిన రెడమల్ల వెంకట్‌రెడ్డి(30)కి నాలుగు సంవత్సరాలుగా మానసిక స్థితి సరిగా లేక కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులపై దాడులకు పాల్పడుతున్నాడు. కొడుకును చికిత్స కోసం ఎర్రగడ్డ ఆసుపత్రికి పంపించాలని వేడుకుంటూ తండ్రి రెడమల్ల రాజిరెడ్డి శనివారం తిప్పర్తి పోలీసుల స్టేషన్‌ను ఆశ్రయించాడు. ఎస్సై వాస ప్రవీణ్‌కుమార్ వెంకట్‌రెడ్డిపై మెంటర్ హెల్త్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.. కోర్టు అనుమతి తర్వాత చికిత్స నిమిత్తం ఎర్రగడ్డ ఆస్పత్రికి తరలించనున్నట్లు తెలిపారు.

రూ.20వేల కోట్లు కేటాయించాలి

మునుగోడు : రాష్ట్రంలోని వివిధ వృత్తిదారులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.20వేల కోట్లు కేటాయించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండా శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, వడ్డెర సంఘం నాయకులు వరికుప్పల ముత్యాలు, నాంపల్లి చంద్రమౌళి, సాగర్ల మల్లేష్, ధనంజయ్యగౌడ్, యరసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

రామగిరి(నల్లగొండ) : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నన్నూరి వెంకటరమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మన్నెం భిక్షం, కేవీపీఎస్ మండల కార్యదర్శి గుంటికంపు రమణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ ప్రజా పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. 8సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇళ్ల స్థలాలు కాని ఇళ్లు కాని ఇవ్వకుండా కేవలం మాటలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. మండలంలో పూర్తి చేసిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు పంపిణీ చేయకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. అదే విధంగా ఇంటి నిర్మాణం చేసుకునే అర్హులైన వారందరికీ రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 9న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నాలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గండమళ్ల రాములు, మండల కమిటీ సభ్యుడు ఆకిటి లింగయ్య, శరత్, కన్నెబోయిన సైదులు, యాదమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



రామగిరి : తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



శాలిగౌరారం : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

శాలిగౌరారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఎం అనుబంధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల ధర్నానుద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ప్రధానంగా అర్హులైన పేదప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలను తక్షణమే పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా రైతులకు రూ.లక్ష రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని, కౌలురైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రైతుబంధు పథకాన్ని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకుడు చలకాని మల్లయ్య, ప్రజాసంఘాల ప్రతినిధులు సిరుపంగి రాములు, కల్లూరి లింగయ్య, డెంకెల లింగయ్య, మక్క బుచ్చిరాములు, బట్ట లింగప్రసాద్, గద్దపాటి అరవింద్, చలకాని పరమేశ్, మొలుగూరి సందీప్, శ్రీశైలం, అంజయ్య పాల్గొన్నారు.

12న నకిరేకల్‌లో మెగా జాబ్‌మేళా

నకిరేకల్ : పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న సుమారు 80కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ ఫౌండేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం వెల్లడించారు. శనివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో జాబ్ మేళాకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గతంలో తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఆంగ్ల విద్యను అమలు చేసి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేశామని గుర్తుచేశారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేసే ఉద్యోగాలకు ఉద్దీపన ద్వారా మూడు నెలల పాటు ఉచిత కోచింగ్ ఇచ్చి మెటీరియల్ అందించామన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 12న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నాయకులు మాద యాదగిరి, గుత్తా మాధవరెడ్డి, యానాల లింగారెడ్డి, గాదగోని కొండయ్య, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, యాసారపు వెంకన్న, కొండ వెంకన్న, పృథ్వీరాజు, కొండయ్య, అచ్చాలు, కాటం వెంకన్న, అయిలేష్, శ్రీను, శ్రీనివాస్ పాల్గొన్నారు.



జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వీరేశం తదితరులు

బీజేపీని బలోపేతం చేయాలి

చిట్యాల : గ్రామస్థాయిలో బీజేపీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపినాథ్, నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ అన్నారు. శనివారం మండలంలోని వెలిమినేడులో నిర్వహించిన ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో శేపూరి రవీందర్, రూపని లింగస్వామి, మాస శ్రీనివాస్, కూరెళ్ల శ్రీను, జిట్ట కృష్ణ, లక్ష్మయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

నల్లగొండ టౌన్ : గట్టుప్పల్ మండలంలోని అంతంపేట గ్రామంలో ఆ గ్రామానికి చెందిన గోపాలకృష్ణ అనే వ్యక్తి గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంఘానికి చెందిన 20గుంటల భూమిని ఆక్రమించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. దీంతో తిరిగి భూమిని సొసైటీకి ఇప్పించాలని కోరుతూ గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య శనివారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట సొసైటీ అధ్యక్షుడు దాసరి రమేష్, రాఘవేంద్ర, సురేష్, యాదయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

- ఈనెల 10వతేదీ వరకు ఉత్సవాలు
- 5న స్వామివారి తిరుకల్యాణం

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని గోపాలాయపల్లి గ్రామ సమీపంలో గల శ్రీవారిజాల వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ప్రతి సంవత్సరంలాగానే ఈ ఏడాది కూడా వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నేటి (ఆదివారం) నుంచి ప్రారంభమై ఈనెల 10న ముగియనున్నాయి. ఆరు రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అన్ని కాలాల్లో ఇక్కడి కోనేరులో నీరు సమృద్ధిగా ఉండటం విశేషం. ఆ కోనేరులో విరబూసిన తామర పూలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అదే విధంగా గుట్టపై ఉన్న దర్శనీయ స్థలాల్లో ఒకటైన మంత్రిబావి గుట్ట సమీపంలో ఉంది. ఈ బావిలోని నీటిని పరమ పవిత్ర మహిమ గల నీరుగా భావిస్తారు.

బ్రహ్మోత్సవాలు సాగేదిలా..

ఆలయం బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ప్రారంభం కానున్నాయి. ఈనెల 5న (ఆదివారం) ఉదయం శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, అంకురార్పణ, హోమము, శ్రీ స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం, 06వతేదీన బలిహరణము, గరుడసేవ, 07న హనుమంత సేవ, 08న రాత్రి రథోత్సవం, 09న ఉదయం పూర్ణాహుతి, చక్రతీర్థం, దోపోత్సవం. 10న శతకలశాభిషేకం, శ్రీ పుష్పయాగము, ఏకాంతసేవ, పవళింపుసేవ అనంతరం ఉత్సవాలు ముగియనున్నాయి.



దేవాలయ ప్రధాన ద్వారం

బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

బ్రహ్మోత్సవాలకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఆరు రోజుల పాటు జరిగే ఈ ఉత్సావాలను వైభవంగా జరిపించడానికి ఈఓ నాగిరెడ్డి ఆధ్వర్యంలో సన్నాహాలు చేస్తున్నాం. ఉత్సవాలకు వివిధ మండల ప్రజలు, హైదరాబాద్ నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి పౌర్ణమి రోజున మాసకల్యాణం, హోమం నిర్వహిస్తున్నాం.

– కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఆలయ వ్యవస్థాపక చైర్మన్

పోరాటాల ఫలితంగానే వేతనాల పెంపు

నల్లగొండ టౌన్ : సీఐటీయూ చేసిన పోరాటాల ఫలితంగానే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను ప్రభుత్వం పెంచిందని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోతె సత్యనారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని డైట్ పాఠశాలలో కార్మికులతో కలిసి వేతనాలు పెంపు పట్ల మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పద్మ, శ్రీలత, ధనమ్మ, సరోజ, సరస్వతి, మంగమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని పామనగుండ్ల, ఎరసానిగూడెం సర్పంచ్‌లు వడ్డె సైదిరెడ్డి, సిలిగిరెడ్డి వినోదశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయా గ్రామాలకు చెందిన గంగదేవి పద్మకు రూ.24వేలు, బండారు శైలజకు రూ.20వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు వెంకన్న, నర్సింహ, వాణీసురేందర్, రాంరెడ్డి ఉన్నారు.